# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**గడప గడపకు మన ప్రభుత్వంలో రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**గాలివీడు :** ప్రజల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ప్యారంపల్లి గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పెడకంటి కొత్తపల్లి, కోటగాడపల్లి, గణేష్ నగర్, మాలపల్లి, వడ్డిపల్లి, తాతిరెడ్డిగారిపల్లి, మజ్జిగవాండ్లపల్లి, గీదరవాండ్లపల్లి, రెడ్డివారిపల్లి, చాకలపల్లెలలో గడప గడపకు కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు బుక్‌లెట్‌లను అందించారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రతి గడపకు వెళ్ళి ఆప్యాయంగా పలకరిస్తూ.. సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అంతకు ముందు ఎమ్మెల్యే గడికోటకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి, సర్పంచ్ హరీష్ కుమార్ రెడ్డి(నాని), ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ యదుభూషన్ రెడ్డి, జెడ్పీటీసీ ఖాదర్ మొహిద్దీన్, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్యారంపల్లిలో లబ్ధిదారురాలుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

## పనులను పరిశీలించిన వాటర్‌షెడ్ డైరెక్టర్

**సిద్దవటం :** మండలంలోని జ్యోతి గ్రామంలో వాటర్‌షెడ్ ద్వారా జరుగుతున్న పంట నూర్పిడి కలం పనులను గురువారం వాటర్‌షెడ్ డైరెక్టర్ డాక్టర్ పి.వి.ఆర్.ఎం. రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్‌షెడ్ పనులన్నిటిని పూర్తిగా నాణ్యతతో మార్గదర్శకాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వాటర్‌షెడ్ పథకాలను ఉపయోగించుకొని గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవాలని వాటర్‌షెడ్ సభ్యులకు, గ్రామస్తులకు ఆయన తెలియజేశారు. ఏమైనా సమస్యలుంటే అధికారులకు తెలియకజేయాలన్నారు. కార్యక్రమంలో వాటర్‌షెడ్ పథకం అధికారులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న అధికారులు

## రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ

**రాయచోటి అర్బన్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యులు బుధవారం రాయచోటి టీబీ యూనిట్ రోగులకు ఉచితంగా న్యూట్రిషన్ ఫుడ్‌ను పంపిణీ చేశారు. పట్టణంలోని క్రిష్ణ హాస్పిటల్‌లో వైద్యులు ఉషారాణి, మహేశ్వరరాజుల ఆర్థిక సహాయంతో వారి చేతుల మీదుగా 60 మంది రోగులకు న్యూట్రిషన్ ఫుడ్‌ను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్, గైనకాలజిస్ట్ మాధవీలత, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు సుందర రాజనాయుడు, నందిని ట్రావెల్స్ వినోద్‌కుమార్ నాయక్, భారతిస్కూల్ కరస్పాండెంట్ బసిరెడ్డి, టీబీ యూనిట్ సూపర్‌వైజర్‌లు నాగేశ్వర్, గంగన్న, హెల్త్ విజిటర్ గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జయప్రదం చేయండి

**రాయచోటి అర్బన్ :** ఉర్దూకవి సమ్మేళనం పట్టణంలో గురువారం నిర్వహిస్తున్నామని అంజుమన్ తరఖీ ఉర్దూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.హబీబుల్లాఖాన్, మహమ్మద్ హాషింలు ఒక ప్రకటనలో కోరారు. దేశభక్తిపై జరిగే ఈ కార్యక్రమం డైట్ కళాశాలలో మధ్యాహ్నం 2 గంటలకు ఉంటుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, డీఈఓ రాఘవరెడ్డి, మానవహక్కుల ఫోరం సభ్యుడు ఇర్ఫాన్‌లు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ఉర్దూ భాషా పండితులు, రచయితలు, కవులు, విద్యావేత్తలు, భాషాభిమానులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంజుమన్ తరఖీ నాయకులు ,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌తోనే జనరంజక పాలన



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల

**గడపగడప కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వవిప్ కొరముట్ల**

**రైల్వేకోడూరు :** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మాధవరంపోడు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన జీవితం అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనులు నిర్వహిస్తోందన్నారు. గత ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. మాధవరంపోడు గ్రామ సచివాయలం పరిధిలో ఇప్పటికి రూ.28 కోట్లు గ్రామస్తులకు అందించామన్నారు. సంక్షేమం అందిస్తున్న ప్రభుత్వాన్ని దీవించాలన్నారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే అధికారులతో మాట్లాడి అక్కడిక్కడే పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, జెట్పీటీసీ రత్నమ్మ, మల్లు రాజారెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, దామర్ల సిద్దయ్య, రామరాజు, తోట శివసాయి, కోఆప్షన్ సభ్యులు వైఎస్ అన్వర్‌బాషా, వైఎస్ కరీముల్లా, సీహెచ్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అందరినీ కలుపుకుంటూ.. అభివృద్ధిలో ముందుంటూ



**రాజంపేట :** దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అమితంగా అభిమానించేవారు. ఆ అభిమానం, వైఎస్ జగన్ వద్ద ఉన్న విశ్వసనీయత ఆయన్ను సీఎం వైఎస్ జగన్ వెంట నడిచేలా చేసింది. నియోజకవర్గంలో ఎంఆర్‌కేఆర్ సంస్థ నేతృత్వంలో సోదరుడు రఘునాథరెడ్డి, మధుసూదనరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే సామాజికసేవ కార్యక్రమాలు చేపడుతున్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొనిపోతూ.. అందరి సమస్యలను వింటూ వాటిని పరిష్కరిస్తూ వారి మన్ననలు పొందారు. ప్రజలతోపాటు అధికారుల్లోనూ మంచిపేరు తెచ్చుకున్నారు. ఒంటిమిట్టి కోదండరామాలయం, సౌమ్యనాథాలయాలను టీటీడీలోకి విలీనం చేసిన ఘనత ఆయనదే. ఒంటిమిట్ట చెరువుకు సోమశిల బ్యాక్‌వాటర్ తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టారు. నియోజకవర్గకేంద్రమైన రాజంపేటలో పెద్దాసుపత్రికి నూతన జవస్వతాలు కల్పించారు. ప్రస్తుతం ఆధునిక భవనాల నిర్మాణం జరుగుతోంది. ఇందుకోసం రూ.15 కోట్లు వ్యయం చేస్తున్నారు. ఐసీఐ, ఆపరేషన్ థియేటర్లతోపాటు ఆధునిక వైద్య సదుపాయాలు కల్పనకు ఎమ్మెల్యే కృషి చేశారు.

**ఎంఆర్‌కేఆర్ ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలు**

- కరోనా విపత్కర పరిస్థితుల్లో బాధితులను ఆదుకునేందుకు తమ సంస్థ ద్వారా ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి నేతృత్వంలో చనిపోయిన కుటుంబాలకు తమ వంతుగా ఆర్థికసాయాన్ని అందజేశారు.
- కడప నగరంలో మేడా రఘునాథరెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో కోవిడ్ సెంటర్ ఏర్పాటు చేసి, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్‌ను అందజేశారు.
- ఆసుపత్రికి అంబులెన్స్‌ను వితరణ చేశారు.

## పశు సంరక్షణపై అవగాహన సదస్సు

**రామాపురం :** పశు సంరక్షణ పక్షోత్సవాలలో భాగంగా బుధవారం మండలంలోని రాచపల్లె గ్రామంలో రైతులకు పశు సంరక్షణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.గుణశేఖర్ పిళ్లై రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతులకు పశు సంరక్షణ గురించి వారి సస్యరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఈశ్వర్‌రెడ్డి, పశుసంవర్ధక సహాయకులు గణేష్, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు..

**సిద్దవటం :** రోల్ బాల్ స్కేటింగ్ గేమ్స్‌లో ప్రతిభ కనబరచి సిద్దవటం మండలం భాకరాపేట జిల్లా పరిత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి. నిత్యకుమార్, ఎస్.ప్రజిత్ కమార్ అనే ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం లక్ష్మీకేశమ్మ, ఫిజికల్ డైరెక్టర్ కె. రామచంద్రలు తెలిపారు.

# పోటాపోటీగా కబడ్డీ పోటీలు

**నందలూరు(రాజంపేట) :** ఉభయ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. గురువారం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని, బుధవారం జనాబ్ ఎస్టీ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ పోటీలు ఏర్పాటు చేశారు. నందలూరు జెడ్పీ క్రీడా మైదానంలో జరిగిన పోటీల్లో బాలురు 12 జట్లు, బాలికలు రెండు జట్లు పాల్గొన్నాయి. ఉదయం ఈ పోటీలను ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే తనయుడు మేడా కృష్ణతేజారెడ్డిలు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వీరి వెంట కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి చిదానందగౌడ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పీసీయోగీశ్వరరెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రటరీ సయ్యద్ అమీర్, ట్రస్ట్ ప్రతినిధులు షమీవుల్లాఖాన్, కలీం, జెడ్పీటీసీ గడికోట ఉషాసుబ్బారెడ్డి, ఎస్ఐ మైనుద్దీన్, పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, నడివీధి సుధాకర్, హిమగిరి, శ్రీధర్‌గౌడ్, మన్సూర్‌బాషా, మనూస్‌అలీ, నాగసుబ్బయ్య, అరిగెలనాని, కాకిచంద్ర పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు.



విజేతలకు బహుమతిని అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా

## కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే మేడా

**నందలూరు(రాజంపేట):** జనాబ్ ఎస్టీ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఏజీపీ షమీవుల్లాఖాన్, మండలకో-ఆప్షన్ సభ్యుడు కలీం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బర్త్‌డే కేక్ కట్‌చేసి ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డికి ఆయన బాబాయి ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి తినిపించారు.



ఎమ్మెల్యేకు కేకు తినిపిస్తున్న ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి